క్లుప్తంగా

ఉత్సాహంగా శిక్షా సప్తాహ్

హనుమంతునిపాడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి ప్రస్తుతం ఉన్న విద్యా విధానంలో నైపుణ్యత ఉండాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే సాంకేతిక విద్యపై అవగాహన ఉండాలన్నారు. శిక్ష సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా తిథి భోజనం సందర్భంగా హెచ్ఎం బీవీ సుబ్బారావు, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులందరికీ భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం బొప్పరాజు సుబ్బారావు, ఉపాధ్యాయులు నాగయ్య, రామయ్య, వెంకట్రావు, నాలి వెంకటయ్య, రామయ్య, బ్రహ్మయ పాల్గొన్నారు. **సీఎస్‌పురం (పామూరు):** పాఠశాలల్లో ఉన్న డిజిటల్ వనరులపై విద్యార్థులు అవగాహన కలిగి వాటిని వినియోగించుకోవాలని కేజీబీవీ విద్యాలయం ఎస్ఓ షేక్ రేష్మ అన్నారు. శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా 5వ రోజు డిజిటల్ వనరుల వినియోగం, ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డివైజస్ పనితీరు తెన్నులను వివరించారు. విద్యాలయం ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


మొక్కలు నాటుతున్న ప్రవీణ్

పీసీపల్లి: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుడ్ హెల్ప్ డైరెక్టర్ ప్రవీణ్ తెలిపారు. శుక్రవారం కార్గిల్ దివాస్ సందర్భంగా అమరవీరులకు గుర్తుగా మండల పరిధిలోని కమ్మవారిపల్లి ప్రాథమిక పాఠశాలలో సర్వశిక్ష అభియాన్, గుడ్‌హెల్ప్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అనంతరం సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు కలిసి మొక్కలు నాటారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విద్యార్థి స్టూడెంట్ వలంటీర్ వీరపనేని నవీన్ పాల్గొన్నారు.

జంప్ రోప్ పోటీల్లో సత్తా


ఉపదేశ్


వర్షిత

ఉలవపాడు: జంప్ రోప్ (స్కిప్పింగ్) రాష్ట్ర స్థాయి పోటీలకు కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు రామిశెట్టి శ్రీనివాసులు తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్టుకు అండర్- 14 విభాగంలో 8వ తరగతి చదువుతున్న తాటిపర్తి ఉపదేశ్, అండర్- 12 విభాగంలో కొక్కిలగడ్డ వర్షిత ఎంపికయ్యారు. వీరు ఈ నెల 27,28 తేదీల్లో నంద్యాలలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఉత్తమ తర్ఫీదునిచ్చిన వ్యాయామ అధ్యాపకులు శ్రీనివాసులును ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం


మీరాపురంలో ప్రార్థనలు చేస్తున్న నాయకులు, క్రైస్తవ సోదరులు

పామూరు: క్రీస్తు బోధనలు అనుసరణీయమని ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య అన్నారు. మీరాపురంలో నూతనంగా నిర్మించిన తెలుగు బాప్టిస్ట్ చర్చిని శుక్రవారం ఎంపీపీ, జెడ్పీటీసీ, పాస్టర్ చిట్టిబాబు ప్రారంభించారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రతి వ్యక్తి తోటివారికి అండగా నిలవాలని, స్నేహం, సమానత్వం, సాయగుణం కలిగి ఉండాలని వివరించారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, కరణం వెంకటరావు, మన్నం మాధవరావు, కొప్పల్లి నాగరాజు, మాటూరి మహేష్, ఎలికా అచ్చయ్య, నీలం వెంకటేశ్వర్లు, ఎలియేజర్, సాల్మన్‌రాజు, పాస్టర్లు చిట్టిబాబు, ఎలీషా, రవి, కృపయ్య, ప్రశాంత్, రాజేష్, వెంగయ్య, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

నేటి నుంచి అదనపు పొగాకు కొనుగోళ్లు

టంగుటూరు: నేటి నుంచి అదనపు పొగాకు కొనుగోళ్లు ప్రారంభిస్తున్నట్లు టంగుటూరు వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక పొగాకు వేలం కేంద్రానికి శుక్రవారం పొందూరు, జమ్ములపాలెం, తుమాడు, కారుమంచి గ్రామాల రైతులు పండుగుల్ల, చూర, ముక్క బేళ్లు 530 తీసుకురాగా 412 కొనుగోలయ్యాయి. వివిధ కారణాలతో 118 బేళ్లను వ్యాపారులు తిరస్కరించారు. గరిష్ట ధర కేజీ రూ.213, కనిష్ట ధర రూ.60, సరాసరి ధర రూ.140.87 పలికింది. వేలంలో మొత్తం 20 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి తెలిపారు.

భక్తిశ్రద్ధలతో శాకంబరీ ఉత్సవాలు


శాకంబరీ అలంకారంలో వాసవీమాత మూలవిగ్రహమూర్తి


ప్రత్యేక అలంకరణలో వాసవీమాత ఆలయం

పామూరు: మండల కేంద్రమైన పామూరులోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో ఆషాఢమాసం సందర్భంగా శుక్రవారం శాకంబరీదేవి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వాసవీమాత మూల విగ్రహమూర్తిని వివిధ కూరగాయలతో, ఆకులతో శాకంబరీదేవిగా అలంకరించారు. ఆలయాన్ని ప్రత్యేక అలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఆలయ చైర్మన్ యేల్చూరి బాలకొండలరావు, యాదాల వెంకట సాయికిరణ్, దరిశి మస్తాన్‌రావు, మంచికంటి సుబ్బారావు, శేగు కృష్ణయ్య, రాచమడుగు వేణు, మునగనూరి సుబ్బారావు, మెంటా నరసింహారావు, పెసల నరసింహారావు, సరాబు చంద్రమోహన్, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న భక్తులు

అతిసారం వ్యాధితో జాగ్రత్త

హనుమంతునిపాడు: గ్రామాల్లో అతిసారం, సీజనల్ వ్యాధులు సోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ కె. కిషోర్‌రెడ్డి అన్నారు. డయేరియాలో భాగంగా శుక్రవారం ఆయన దాసరిపల్లి, కోటతిప్పల గ్రామాల్లో పారిశుధ్యం పరిశీలించారు. పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మురికి కాల్వలో, బోర్ల వద్ద, కుళాయిల వద్ద మురికి, మురికి నీరు నిల్వలేకుండా చూడాలని సచివాలయ సిబ్బందికి, కార్యదర్శులకు సూచించారు. దోమలు ఉత్పత్తి కాకుండా బ్లీచింగ్ సున్నం చల్లించాలన్నారు. దోమల నివారణకు ఏబేట్ పిచికారీ చేయించాలన్నారు. వంట పాత్రలు శుభ్రంగా కడిగి వంట రుచిగా ఉండే విధంగా మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని సూచించారు.


దాసరిపల్లిలో పరిశీలిస్తున్న తహసీల్దార్ కిషోర్‌రెడ్డి

పశువులకు టీకాలు వేయించాలి


పశుపోషకులకు సూచనలిస్తున్న పశుసంవర్ధశాఖ జేడీ బేబీరాణి

సింగరాయకొండ: పశువులకు వ్యాధులు సోకకుండా విధిగా టీకాలు వేయించాలని పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ కె.బేబీరాణి సూచించారు. స్థానిక పశువైద్యశాలను శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్ బేబీరాణి మాట్లాడుతూ.. పశువులకు టీకాలు వేయడం వల్ల అవి ఆరోగ్యంగా ఉండి పాల దిగుబడి బాగుంటుందని చెప్పారు. సబ్సిడీపై అందిస్తున్న జొన్న విత్తనాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశువైద్యాధికారి ఎస్.హజరత్, సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు

పామూరు: మండల కేంద్రమైన పామూరుతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పామూరు విద్యుత్‌శాఖ ఏడీ తోట శ్రీకాంత్ తెలిపారు. పామూరులో ఓల్టేజీ సమస్య తలెత్తుతున్న అంకాళమ్మ వీధి, డీవీ పార్క్ ప్రాంతం, పాత తహసీల్దార్ కార్యాలయం వద్ద లో ఓల్టేజీ సమస్యను అధికమించేందుకు శుక్రవారం 3 నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా విద్యుత్ సమస్యలు ఉంటే ఏఈ, సిబ్బందికి వెంటనే తెలియజేయాలని తెలిపారు. విద్యుత్ స్తంభాలు, లైన్‌లు ప్రమాదకరంగా ఉంటే విద్యుత్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఏఈ జిలానీ, లైన్‌మెన్, కాలేషా, సిబ్బంది ఉన్నారు.


నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటును పరిశీలిస్తున్న ఏడీ శ్రీకాంత్

సబ్సిడీపై జొన్న గడ్డి విత్తనాలు

మద్దిపూడి రైతులకు 75 శాతం సబ్సిడీపై జొన్న గడ్డి విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు పశువైద్యాధికారి శ్రావణి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండు టన్నుల గడ్డి జొన్న విత్తనాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. 5 కిలోల జొన్న విత్తనాల ధర రూ.357.50 కాగా సబ్సిడీ పోను రూ.89.38ను రైతులు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. విత్తనాలు అవసరమైన రైతులు ఆధార్ కార్డుతోపాటు పొలం పాసుపుస్తకం జిరాక్స్ కాపీతో రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలని సూచించారు.

వైఎస్సార్ సీపీ నాయకుడిపై దాడి దారుణం

లింగసముద్రం: వైఎస్సార్ సీపీ లింగసముద్రం మండల జేసీఎస్ కన్వీనర్ వరికూటి కృష్ణారెడ్డిపై తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన దాడిని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్‌తో పాటు, పలువురు నాయకులు శుక్రవారం తీవ్రంగా ఖండించారు. మండల జేసీఎస్ కన్వీనర్లు, మండల కన్వీనర్లు ఎస్‌కే రఫీ, గంగవరపు వెంకట్రావ్, పరిటాల వీరాస్వామి, నన్నం పోతురాజు, కాపులూరి క్రిష్ణ, పిచ్చిపాటి తిరుపతిరెడ్డి, ముప్పవరపు కిశోర్, చీమాల రాజా, వెలిచర్ల ధనకోటి, గాజుల కిశోర్, అనుమోలు వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు వసంతరావు, తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి, జాజుల కోటేశ్వరరావు, అయ్యన్న, దాసరి మాల్యాద్రి, పల్నాటి చెన్నయ్య, వల్లూరి కోటేశ్వరరావు, తొట్టెంపూడి శ్రీనివాసులు, ఇంటూరి మాధవరావు ఖండించారు. క్రిష్టారెడ్డిపై దాడి చేసిన టీడీపీ నాయకులపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లింగసముద్రం, వలేటివారిపాలెం, గుడ్లూరు ఎస్సైలు బాజీబాబు, మహేంద్రనాయక్, లక్ష్మణరావు బందోబస్తు పర్యవేక్షించారు.

పాలిటెక్నిక్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు

కందుకూరు: ప్రభుత్వ పాలటెక్నిక్ కాలేజీలో మిగిలిపోయిన సీట్లను స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ కింద భర్తీ చేయనున్నట్లు పాలటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ కె. మస్తానయ్య శుక్రవారం తెలిపారు. ఎలక్ట్రికల్, సివిల్ డిప్లొమా కోర్సుల్లో ప్రస్తుతం సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఈ మిలిగిన సీట్లకు ఈనెల 31వ తేదీ కాలేజీలో స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ నిర్వహిస్తామని చెప్పారు. 10వ తరగతి పాసై, పాలిసెట్ రాయని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 31వ తేదీ స్థానిక పాలిటెక్నిక్ కాలేజీలో సంప్రదించాలని సూచించారు. వివరాలకు 9985152442, 9866174419 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

పశు పోషకులకు రక్షణ షెడ్లు

వలేటివారిపాలెం: మండలంలోని రైతులకు, పశు పోషకులకు సబ్సిడీపై మినీ గోకులాలు పథకం పేరుతో రక్షణ షెడ్లు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు వలేటివారిపాలెం పశు వైద్యాధికారి కేవీ బ్రహ్మయ్య తెలిపారు. ఆయా జీవాల షెడ్లకు 10 శాతం రైతు వాట చెల్లించాలని తెలిపారు. అర్హత కలిగిన రైతులు అప్లికేషన్ ఫాంతో పాటు ఆధార్ కార్డు, జాబ్‌కార్డు, స్థలం హక్కు పత్రం, బ్యాంక్ పాస్ బుక్ జత పరిచి ఆయా రైతు సేవా కేంద్రాల్లో అందజేయాలని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పీసీపల్లి: ఎదఆలవలపాడు సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం శనివారం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తామని ఏఈ లక్ష్మీ ప్రసన్న తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ పరిధిలోని అలవలపాడు, వెంగళాపురం, పోతవరం, నేరేడుపల్లి, రామాపురం, బండపాలెం, గుదేవారిపాలెం గ్రామాలకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు కోరారు.

మున్సిపల్ స్ట్రీట్ సర్వే


వీధుల్లో సర్వే చేస్తున్న రెవెన్యూ, మున్సిపల్ అధికారులు

కనిగిరి రూరల్: పట్టణంలో రోడ్ల విస్తరణ, ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా మున్సిపల్ అధికారులు చేపడుతున్న చర్యలు వ్యాపార వర్గాల్లో, గృహ నిర్మాణ దారుల్లో ఆందోళన కలిగిస్తున్నారు. ఇటీవల రోడ్ల పక్కన ఫుట్ పాత్‌లపై పెట్టుకున్న బంకులను తొలగించిన అధికారులు తాజాగా స్ట్రీట్ సర్వే చేపట్టారు. ఈమేరకు శుక్రవారం మున్సిపల్, రెవెన్యూ అధికారులు కొలతలు వేశారు. సర్వే డీఐలతో పాటు, టీపీఓ వివేకానంద, సర్వేయర్ వైష్ణవి, మున్సిపల్, సచివాలయ సిబ్బంది చెప్పుల్ బజార్, కొట్ల బజార్ ఏరియాల్లో కొలతలు నిర్వహించారు. చెప్పుల బజార్, బొడ్డు చావిడి రోడ్డు, కొట్ల బజార్, ఓవీ రోడ్డు, ఇరువైపుల డ్రైనేజీ కాలువ నిర్మాణం, రోడ్ల విస్తరణకు ఆక్రమణ తొలగింపు చర్యలు చేపట్టేందుకు పాత మున్సిపల్, రెవెన్యూ రికార్డుల ప్రకారం పట్టణ ప్రధాన వీధుల్లో కొలతలు తీశారు. ఈ మేరకు జిల్లా, రెవెన్యూ సర్వే అధికారుల కోఆర్డినేట్ బృందం నూతన టెక్నాలజీ ప్రకారం మ్యాపింగ్ నిర్వహించారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక, ఏ వీధిలో ఎవరి ఇంటి ముందుకు ఎంత మేర తొలగించాలనే దాన్ని మార్కింగ్ చేసి తదుపరి ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిసింది. అయితే అధికారులు మాత్రం డ్రైనేజీ కాలువ నిర్మాణానికి సర్వే చేస్తున్నట్లు వెల్లడిస్తున్నారు.

పచ్చిరొట్ట పైర్లతో భూమి సారవంతం

● జేడీఏ శ్రీనివాసరావు


తూర్పునాయుడుపాలెంలో పంటలను పరిశీలిస్తున్న జేడీఏ శ్రీనివాసరావు

టంగుటూరు: పచ్చి రొట్ట పైర్లు అయిన జనుము, పిల్లిపెసర, నువ్వు పంటలను భూమిలో కలియదున్నితే సారవంతమవుతుందని జిల్లా వ్యవసాయాధిరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలోని తూర్పునాయుడుపాలెంలో గౌరీ, వైఎల్ఎం 66 రకం నువ్వుల పంటను శుక్రవారం ఆయన పరిశీలించారు. రబీలో సబ్సిడీపై కాక్-2 రకం శనగ విత్తనాలకు బదులు బోల్డు రకం పంపిణీ చేయాలని రైతులు కోరగా సానుకూలంగా స్పందించారు. రైతులకు వ్యక్తిగతంగా సబ్సిడీపై యంత్ర పరికరాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. జేడీఏ వెంట ఏఓ స్వర్ణలత, వీఏఏ ప్రావీణ్య, రైతులు ఉన్నారు.

పొగాకు సరాసరి ధర రూ. 284.49

కొండపి(సింగరాయకొండ): కొండపిలో పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం సరాసరి ధర కేజీ రూ.284.49 పలికిందని వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. జువ్విగుంట గ్రామానికి చెందిన రైతులు 552 బేళ్లు వేలానికి తీసుకురాగా వాటిలో 497 కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 55 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర రూ.359, కనిష్ట ధర రూ 205 పలికింది. వేలంలో 21 మంది వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

డిస్కౌంట్ పేరుతో దోపిడీ

కనిగిరి రూరల్: కనిగిరి ప్రాంతంలోని కొన్ని మెడికల్ షాపుల్లో నకిలీ మెడిసిన్ (మందులు) అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. బ్రాండెడ్ కంపెనీకి పోలిన ఇతర కంపెనీల మందులను డిస్కౌంట్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. రవీంద్రబాబు అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పట్టణంలోని పెద్ద మెడికల్ షాపుల్లో ప్రముఖ కంపెనీల టాబ్లెట్లు, టానిక్‌లు ఇతర మెడిసిన్‌లు లేవని చెబుతున్నారని, అయితే వారికి నచ్చిన కంపెనీల మందులు 15 నుంచి 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నారని తెలిపారు. వీటివల్ల రోగాలు తగ్గక పోగా నకిలీ మందులతో ఇంకా అనారోగ్యం పాలౌవుతున్నారన్నారు. డ్రగ్స్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోకుంటే కలెక్టర్, కమిషనర్‌లకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

సీసీఆర్సీ కార్డుల లక్ష్యం చేరుకోవాలి


మాట్లాడుతున్న జేడీఏ శ్రీనివాసరావు

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలంలో 1023 మంది కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు అందజేయాలని, లక్ష్యాన్ని అధిగమించేందుకు వీఏఏలు కృషి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం కొండపి-1 రైతు సేవా కేంద్రంలో ఏఓ విజయ్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వీఏఏల సమవేశంలో ఆయన మాట్లాడారు. సీసీఆర్సీ కార్డులతో కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలని సూచించారు. భూమిని కౌలుకు తీసుకున్న వారు సాధారణ రైతుల మాదిరి ప్రభుత్వ పథకాలు, సబ్సిడీ పొందవచ్చన్న విషయాలని తెలియజేయాలన్నారు. సింగరాయకొండ ఏడీఏ నిర్మలా కుమారి, వీఏఏలు పాల్గొన్నారు.

ముగిసిన ఐసీఎస్ఎస్ఆర్ సెమినార్


మాట్లాడుతున్న ప్రొఫెసర్ అలోక్‌కుమార్ మిశ్రా

కందుకూరు: సేవలు, అవకాశాలు, సమస్యలు, సవాళ్లు అనే అంశంపై గత రెండు రోజులుగా జరుగుతున్న జాతీయ స్థాయి సెమినార్ శుక్రవారంతో ముగిసింది. స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషియల్ సైంటిఫిక్ రీసెర్చ్ ఆధ్వర్యంలో జరిగిన ముగింపు కార్యక్రమానికి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అర్థశాస్త్ర ప్రొఫెసర్ అలోక్‌కుమార్ మిశ్రా మాట్లాడారు. ఆర్థిక అంశాలపై సెమినార్ నిర్వహించడానికి బడ్జెట్ ప్రవేశపెట్టే సమయాన్ని ఎంచుకోవడం అభినందనీయమన్నారు. ఈ సెమినార్‌లో డిజిటల్ బ్యాంకింగ్, క్రిప్టో కరెన్సీ, మొబైల్ బ్యాంకింగ్, ఆర్థిక కార్యకలాపాల ద్వారా మహిళా సాధికారత సాధన అనే అంశాలపై చర్చ జరిగినట్లు తెలిపారు. మార్కెట్‌లో డబ్బును పెట్టుబడి పెట్టే ముందు అన్ని విషయాలను జాగ్రత్తగా అధ్యయనం చేసి పెట్టుబడి పెట్టాలని సూచించారు. పరిశోధనా పత్రాలపై చర్చా కార్యక్రమానికి తమిళనాడు యూనివర్సిటీకి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ చీరాల శంకర్రావు సమన్వయకర్తగా వ్యవహరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో కళాశాల అర్థశాస్త్ర ప్రొఫెసర్, సెమినార్ కోఆర్డినేటర్ ఏడుకొండల నరేంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్‌కు బానిసలుగా మారవద్దు


మాట్లాడుతున్న ఎస్సై బాజిరెడ్డి

ఉలవపాడు: విద్యార్థులు సెల్‌ఫోన్‌కు బానిస అయితే జీవితం నాశనం అయినట్టే అని ఎస్సై బాజిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాంలో మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే మొబైల్ ఫోన్‌ను కళాశాలకు తీసుకుని రావద్దని హెచ్చరించారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవించడం అందరి బాధ్యత అన్నారు. కెరీర్‌లో మంచి లక్ష్యాలను నిర్ణయించుకుని వాటిని అందుకునే వరకు ప్రయత్నం చేయాలని తెలిపారు. మత్తు పానీయాలు, గంజాయి, ధూమపానం వంటి వ్యసనాలతో ఆరోగ్యంతో పాటు సామాజికంగా ఇబ్బందులు తప్పవన్నారు. చెడు అలవాట్లకు బానిస అయితే తమ జీవితాలు తామే నాశనం చేసుకున్నవారవుతారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోపీ చంద్ ప్రకాష్, గైడెన్స్ కోఆర్డినేటర్ రఫీ, లైబ్రరీ అధ్యాపకులు హనుమంతరావు పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలి


ఆర్డీఓకు వినతి పత్రం అందిస్తున్న చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: పట్టణంలో ముస్లిం శ్మశాన వాటికకు స్థలం కేటాయింపు చేయాలని కోరుతూ ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్‌కు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ వినతి పత్రం అందించారు. చైర్మన్ గఫార్ మాట్లాడుతూ పట్టణంలోని తూర్పు భాగాన గల ఎన్జీఓ కాలనీ, ఇందిరా కాలనీ, శివనగర్ కాలనీ, రాజీవ్ కాలనీ, కొండ కింద కాలనీ ఏరియాల్లో సుమారు 12 వేలకు పైగా ముస్లిం సోదరులు నివసిస్తున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో అంత్యక్రియలకు ఒంగోలు రోడ్డులో గల శ్మశాన వాటికకు తీసుకుని వెళ్లాలని వివరించారు. అయితే అక్కడ ఉన్న శ్మశాన వాటిక సరిపోవడం లేదన్నారు. తక్షణ చర్యగా ముస్లిం శ్మశాన వాటికకు పట్టణానికి తూర్పు భాగంలో స్థల కేటాయింపు చేయాలని వినతి పత్రంలో విన్నవించారు. ఈమేరకు ఆర్డీఓ పి. జాన్ ఇర్విన్ సానుకూలంగా స్పందించినట్లు చైర్మన్ తెలిపారు.

బోర్డు పరిమితి దాటవద్దు


బోర్డు చైర్మన్, ఈడీలను సన్మానిస్తున్న రైతులు

కందుకూరు: పొగాకు బోర్డు పరిమితిని మించి అదనంగా పండించిన పొగాకు కొనుగోళ్లపై 2023-24 సంవత్సరానికి గాను కేంద్రం అపరాధ రుసుం రద్దు చేసిందని బోర్డు చైర్మన్ యశ్వంత్‌కుమార్ తెలిపారు. ఇది ఈ ఏడాదికి మాత్రమే వర్తిస్తుందని పొగాకు వైస్ చైర్మన్ గుత్తా వాసుబాబు, ఈడీ అద్దంకి శ్రీధర్ బాబుతో కలిసి శుక్రవారం కందుకూరు ఒకటో, రెండో వేలం కేంద్రాలను సందర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న వేలం ప్రక్రియను పరిశీలించి రైతులకు మంచి ధరలు ఇచ్చేందుకు వ్యాపారులు ప్రయత్నం చేయాలని సూచించారు. ప్రస్తుత మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని అధిక ధరలకు పొలాలు, బ్యారన్‌లు కౌలు తీసుకోవద్దని హెచ్చరించారు. అదనపు పొగాకుపై అపరాధ రుసుం ఎత్తేసేందుకు కృషి చేసిన చైర్మన్ యశ్వంత్‌కుమార్, వైస్ చైర్మన్ గుత్తా వాసుబాబు, ఈడీ శ్రీధర్ బాబులను రైతులు ఘనంగా సన్మానించి ధన్యావాదాలు తెలిపారు. వేలం నిర్వహణాధికారి రాజగోపాల్‌రెడ్డి, వ్యాపారులు పాల్గొన్నారు.

రెవెన్యూ సిబ్బంది పనితీరు మార్చుకోవాలి


తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తున్న ఆర్డీఓ ఇర్విన్

సీఎస్‌పురం (పామూరు): రెవెన్యూ సిబ్బంది పనితీరు మార్చుకుని విధులు సక్రమంగా నిర్వర్తించాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం బెంగళూరు-కడప- విజయవాడ (బీకేవీ) గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, మైదుకూరు-సింగరాయకొండ (167బీ) జాతీయ రహదారుల నిర్మాణాల్లో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించేందుకు దరఖాస్తుల ఆలస్యం అయ్యాయి. దీంతో తహసీల్దార్, వీఆర్ఓలు, సర్వేయర్‌లు, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 02న పరిహారం క్లెయింలపై జేసీ సమీక్ష నిర్వహించారని, నాడు వారం రోజుల్లో క్లెయింలను అందజేసే ప్రక్రియను పూర్తి చేస్తామని చెప్పారన్నారు. కానీ ఆ ప్రక్రియ నేటికీ పూర్తికాలేదని ఎక్కడ లోపం జరుగుతోందని ఆయన మండిపడ్డారు. చట్ట విరుద్ధంగా మండలంలో ఒకరి పేరుపై ఉన్న భూమలును ఇంకోరి పేరుపై మార్చడంవంటి పనులు చేస్తున్నారని చెప్పారు. నిబంధనల ప్రకారం చేయాల్సిన పనులను మాత్రం చేయక ఎక్కడవేసిన గొంగళి అక్కడనే అన్న సామెతన ఉంది ఇలా అయితే కష్టమని వీఆర్‌ఓలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో తహసీల్దార్ షేక్ నాగూర్‌మీరా, డీటీ శివరామకృష్ణ, మహ్మద్ రఫీ, రమేష్, ఎస్ఏ పద్మనాభం పాల్గొన్నారు.

ఆయుర్వేదంతో దీర్ఘకాలిక వ్యాధులు దూరం

సీఎస్‌పురం (పామూరు): ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులు దూరమవుతాయని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అరివేముల డాక్టర్ గద్దే యేడుకొండలు అన్నారు. అరివేముల ఎస్సీ కాలనీలో శుక్రవారం ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా సీజనల్ వ్యాధులు, దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన చేశారు. అనంతరం రోగులను పరీక్షించి ఆయుర్వేద మందులు అందజేశారు.

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి

కనిగిరి రూరల్: పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ ప్రకారం అందించాలని ఎంఈఓ యువీ నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని శంఖవరం ప్రాథమిక పాఠశాలలో ఎండీఎం భోజనాన్ని గురువారం శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ యూవీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రభుత్వం అందించే మెనూ రోజు వారి ప్రకారం రుచికరంగా విద్యార్థులకు అందించాలన్నారు. వంటశాల ప్రాంతంలో, పాఠశాల ఆవరణలో పరిశుభ్రత పాటించాలని తెలిపారు. విద్యార్థులకు తప్పని సరిగా వ్యక్తిత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగించాలన్నారు. చేతులు పరిశుభ్రంగా చేసుకున్న తర్వాతనే భోజనం తినే విధంగా అలవాటు చేయాలన్నారు. ఎండీఎం వడ్డించే సమయంలో ఉపాధ్యాయులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శాతం పెంపొందించేందుకు అమలు చేస్తున్న పథకాలను తప్పని సరిగా విద్యార్థులకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుష్టును ప్రాథమిక దశలోనే గుర్తించాలి


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ధీరేందర్ కుమార్

సింగరాయకొండ: కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స పొందితే నయమవుతుందని వైద్యాధికారి డాక్టర్ కె.ధీరేందర్ కుమార్ తెలిపారు. స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం లెప్రసీ డిటెక్షన్ కాంపెయిన్-2024లో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ ధీరేందర్‌కుమార్ మాట్లాడుతూ శరీరంపై రాగి రంగు మచ్చ కనిపిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డిప్యూటీ పారామెడికల్ అధికారి దామా వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.